## ఇస్కరియోతు యూదా క్షమించబడక పోవడానికి కారణం

కేరియోతు ప్రాంతము నుండి వచ్చిన ఏకైక శిష్యుడు ఇస్కరియోతు యూదా అందుకే తనకు ఇస్ - కరియోత్ - యూదా అని పేరొచ్చింది. యూదా అనగా స్తుతి అని అర్థము. ఈ కేరియోత్ ప్రాంతం లో ఒక వాగు ఉంది. ఈ వాగు దగ్గరే ప్రవక్తయైన ఏలీయాను దేవుడు కాకోలముల చేత పోషించాడు. ఈ కేరియోతీయులకు నరికి వేయు వారు అన్న పేరు ఉంది. వీరు కనాను దక్షిణ ప్రదేశ నివాసులైన ఫిలిష్తీయ జాతి వారు (1 సమూ 30:14) ఈ జాతి వారు రాజైన దావీదు దేహ రక్షణార్థమైన యూదుల జాతివారు (2సమూ 2:18, 15:18)

### 1. వాడు దొంగ:- (యోహాను సాక్ష్యము)

**యోహా 12:4-6** ఆయన శిష్యులలో ఒకడు అనగా ఆయనను అప్పగింపనైయున్న ఇస్కరియోతు యూదా యీ అత్తరెందుకు మూడు వందల దేనారములకు అమ్మి బీదలకు ఇయ్యలేదనెను.

**యోహా 10:10** దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరిదేనికిని రాడు. గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

### 2. నిరపరాధిని చంపుటకు లంచము పుచ్చుకొన్నాడు:- (మార్కు సాక్ష్యము )

**మార్కు 14:10,11** పండ్రెండు మందిలో నొకడగు ఇస్కరియోతు యూదా, ప్రధాన యాజకుల చేతికి ఆయనను అప్పగింపవలెనని వారి యొద్దకు పోగా వారు విని, సంతోషించి వానికి ద్రవ్యమిత్తునని వాగ్దానము చేసిరిగనుక వాడు ఆయనను అప్పగించుటకు తగిన సమయము కనిపెట్టుచుండెను.

**మత్త 26:14-16** అప్పుడు పండ్రెండు మందిలో నొకడగు ఇస్కరియోతు యూదా, ప్రధాన యాజకుల యొద్దకు వెళ్లి నేనాయనను మీకప్పగించిన యెడల నాకేమి ఇత్తురని వారినడిగెను. అందుకు వారు ముప్పది వెండి నాణెములు తూచి వానికి ఇచ్చిరి. వాడప్పటి నుండి ఆయనను అప్పగించుటకు తగిన సమయము కనిపెట్టుచుండెను.

### 3. వాడు సాతాను:- (క్రీస్తు సాక్ష్యము)

**యోహా 13:26,27** అందుకు యేసు నేనొక ముక్క ముంచి యెవనికిచ్చెదనో వాడే అని చెప్పి, ఒక ముక్క ముంచి సీమోను కుమారుడగు ఇస్కరియోతు యూదాకిచ్చెను. వాడు ఆ ముక్క పుచ్చుకొనగానే సాతాను వానిలో ప్రవేశించెను. యేసు నీవు చేయుచున్నది త్వరగా చేయుమని వానితో చెప్పగా.

### 4. ప్రేమకు సాదృశ్యమైన ముద్దు పెట్టి అప్పగించాడు:- లూకా సాక్ష్యము

**లూకా 22:47,48** మీరెందుకు నిద్రించుచున్నారు? శోధనలో ప్రవేశించకుండునట్లు లేచి ప్రార్థన చేయుడని వారితో చెప్పెను. ఆయన ఇంకను మాటలాడుచుండగా, ఇదిగో జనులు గుంపుగా వచ్చిరి. పండ్రెండు మందిలో యూదా అనబడిన వాడు వారి కంటె ముందుగా నడిచి, యేసును ముద్దు పెట్టుకొనుటకు ఆయన

యొద్దకు రాగా యేసు యూదా, నీవు ముద్దు పెట్టుకొని మనుష్య కుమారుని అప్పగించుచున్నావా అని వానితో అనగా.

**5. వాడు పుట్టకుండ ఉండిన యెడల మేలు:- యేసుక్రీస్తు సాక్ష్యము**

**మత్త 26:24** మనుష్య కుమారుని గూర్చి వ్రాయబడిన ప్రకారము ఆయన పోవుచున్నాడు గాని యెవని చేత మనుష్య కుమారుడు అప్పగింపబడుచున్నాడో ఆ మనుష్యునికి శ్రమ; ఆ మనుష్యుడు పుట్టియుండని యెడల వానికి మేలని చెప్పెను.

**6. యూదా పరిచర్యలో నుండి, అపొస్తలత్వములో నుండి తప్పిపోయి పోగొట్టుకున్నాడు:-పేతురు సాక్ష్యము**

**అపొ.కా 1:25** తన చోటికి పోవుటకు యూదా తప్పిపోయి పోగొట్టుకొనిన యీ పరిచర్యలోను అపొస్తలత్వ ములోను పాలు పొందుటకు వీరిద్దరిలో నీవు ఏర్పరచుకొనిన వానిని కనబరచుమనిరి.

**7. ఆత్మహత్య చేసుకొని చచ్చాడు:-**

**మత్త 27:5** అతడు ఆ వెండి నాణెములు దేవాలయములో పారవేసి, పోయి ఉరిపెట్టుకొనెను.

**అపొ.కా 1:18** ఈ యూదా ద్రోహము వలన సంపాదించిన రూకలనిచ్చి యొక పొలము కొనెను. అతడు తల క్రిందుగా పడి నడిమికి బద్దలైనందున అతని పేగులన్నియు బయటికి వచ్చెను.

8. సాక్ష్యము లేని వాడు:

లూకా 24:48:- ఈ సంగతులకు మీరే సాక్షులు.

అని 11 మందితో చెప్పారు అదే యూదా బ్రతికువున్నప్పుడు చెప్పలేదు ఎందుకంటే తను సత్యసాక్షి కాదు కాబట్టి. అ: కా: 1:8- అయినను పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చునపుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను.

9.పరిశుద్ధాత్మను పోగొట్టుకొనిన వాడు:

చాలా మంది దేవుని ఆత్మను సులువుగా ఉచితముగా పొందుకొని వారి బలహీనతల వల్ల పోగొట్టుకున్నారు. సౌలు దేవుని ఆత్మచేత నింపబడి ప్రవచించిన వాడు.(1సమూ 10:10) కాని దేవుని ఆత్మ కలిగిన దావీదు పైన విషపు చూపు చూపిన కారణంగా (1సమూ 18:9) చంప ప్రయత్నించిన కారణంగా (1సమూ 19:1) ఆత్మను పోగొట్టుకున్నాడు. దురాత్మ చేత పీడించబడ్డాడు(1సమూ 19:9).

1. వీణె వాయించి దావీదు పోగొట్టిన మరల మరల దురాత్మ చేత నింపబడినాడు.
2. దావీదు ఘోరతప్పిదము చేసి పరిశుద్ధాత్మను తీసివేకుము అని ప్రార్థించి నిలుపుకున్నాడు.
3. ఇస్కరియోతు యూదా ధనాశ చేత ఆత్మను పోగొట్టుకుని దురాత్మ చేత నింపబడినాడు.

10. బల్లను అపవిత్రపరిచాడు:

బల్ల అనేది మారుమనస్సు, పశ్చాత్తాపము, రక్షణ, నిరీక్షణ, విశ్వాసము, శాంతి, సమాధానాలకు ప్రతీక. అసమాధానంగా బల్ల తీసుకోకూడదు. ఒక ప్రక్క ప్రభువును పట్టించే కార్యక్రమంలో తల మునకలై మరో ప్రక్క పరిశుద్ధబల్లలో పాల్గొన్నాడు. అవి రక్తాపరాధ చేతులు కనుక సాతాను చేత నింపబడ్డాడు.బల్లలో పాల్గొనే మీరు ఏ ఆత్మతో నింపబడుచున్నారో ప్రశ్నించుకోండి.

11.బీధలపైన శ్రద్ధ లేని వాడు:

శ్రద్ధ ఉన్నట్లు నటించే మంచి నటుడు, నంది, ఆస్కార్ అవార్డులు అన్నీ తనకే సొంతం.

యెహోను 12:6 – వాడీలాగు చెప్పినది బీదలమీద శ్రద్ధ కలిగి కాదు గాని వాడు దొంగయై యుండి తన దగ్గర డబ్బు సంచి యుండినందున అందులో వేయబడినది దొంగిలించుచు వచ్చెను గనుక అలాగు చెప్పెను.

12. ధనంతో సంతోషించే వాడు: పరిశుద్ధాత్మలో ఆనందించేవాడు కాదు.

1.అ:కా:13:52:– అయితే శిష్యులు ఆనందభరితులై పరిశుద్ధాత్మతో నిండినవారైరి.

2.రోమి 14:17:– దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు గాని, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది.

3.1థెస్స 1:6:– పరిశుద్ధాత్మ వలన కలుగు ఆనందముతో గొప్ప ఉపద్రవమందు మీరు వాక్యము నంగీకరించి, మమ్మును ప్రభువును పోలి నడుచుకొనినవారైతిరి.

పరిశుద్ధాత్మలో ఆనందించటం నేర్చుకున్న వారికి ఈ లోకంలో ఏమి అక్కరలేదు. వేరే వేటలో ఆనందించలేరు. మరి యూదా ఆనందం అందులో లేదు. డబ్బులోనే ఆనందం డబ్బు కోసం ఏమైన చేస్తాడు.ఆ ఆనందం కోసం ప్రభువును కూడా అమ్మేశాడు.

ఏశావు ఒక్క పూట కూటి కొరకు తన జేష్టత్వాన్ని అమ్ముకున్నాడు. ఒక్క రోజు సుఖానుభవం కోసం తమను తాము అమ్ముకొనే వారున్నారు.

2తిమోతి 3:4:–ద్రోహులు మూర్ఖులు గర్వాంధులు దేవుని కంటే సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు. మనలో ఉన్నామేమో పరిశీలించుకుందాం. నేను యూదా(స్తుతి)నా.....లేక యూదా ఇస్కరియోతునా ప్రశ్నించుకుందాం.???

13.అపవిత్రుడు : (క్రీస్తు సాక్ష్యం)

పస్కాకు యెరూషలేముకు వచ్చే వారందరు శుద్ధి చేసుకోవాలి (యెహోను 11:55), కాని యూదా ధనమత్తులో మునిగితేలుతూ అపవిత్రుడైయున్నాడు. అందుకే క్రీస్తు ఈ మాటలు అన్నారు.

లూకా 22:21,22:– ఇదిగో నన్ను అప్పగించువాని చెయ్యి నాతో కూడా ఈ బల్ల మీద వున్నది. నిర్ణయింప బడిన ప్రకారము మనుష్యకుమారుడు పోవుచున్నాడు గాని ఆయన ఎవరి చేత అప్పగింపబడుచున్నాడో ఆ మనుష్యునికి శ్రమయని చెప్పెను.

యెహోను 13:10:– యేసు అతని చూచి– స్నానము చేసిన వాడు పాదములు తప్ప మరేమియు కడుగుకొన నక్కరలేదు. అతడు కేవలము పవిత్రుడయ్యెను. మీరును పవిత్రులు కాని మీలో అందరు పవిత్రులు కారనెను.

14. అడ్వాన్సు పుచ్చుకునేవాడు :

ప్రపంచంలో ఎవ్వరు ఏ పని చేయాలన్నా అడ్వాన్సులు తీసుకుంటారు అదొక Financial security కాని దౌర్భాగ్యం. ఇచ్చే దేవుడని ప్రకటించే వారు అడ్వాన్సులు పుచ్చుకోవటమేమిటి ? సిగ్గుచేటు. ప్రార్థించటానికి అడ్వాన్సు. మీ పిల్లలకు ప్రార్థించటానికి చిల్డ్రన్స్ ప్లాన్, పెళ్ళి Matrimonialplan, వ్యాపారానికి Business plan, చావుకు death plan కొందరు Heaven plan కూడా పెట్టారు.

పైసలిస్తే ప్రార్థన చేసేవారు ఎలాంటి వారు !.ఇదెక్కడి పద్ధతి. క్రైస్తవ్యంలో వ్యాపార స్థలు వచ్చేసారు. పాపం కరోన సమయములో వ్యాపారాలు బంద్ అయ్యాయి. నూనె అమ్మలేరు, కర్చీఫ్ అమ్మలేరు. పుస్తకాలు, క్యాలెండర్లు, వాగ్ధానములు అమ్మలేరు, వాళ్ల దు:ఖం చూస్తే నవ్వొస్తుంది.

Mbennyhinn.గారు ఏలాగున నేను చేసింది తప్పు అని ఒప్పుకున్నారో, విడిచి పెట్టారో వీరు కూడా ఆలాగున మారాలని ప్రార్థిద్దాం.

ఆశ్చర్యకరం!:- క్రీస్తు యూదాలో స్పష్టంగా నన్ను అప్పగించేది నీవే అని చెప్పారు

అ) మత్తయి 26:24,25: - మనుష్యకుమారుని గూర్చి వ్రాయబడిన ప్రకారము ఆయన పోవుచున్నాడు గాని యెవని చేత మనుష్యకుమారుడు అప్పగింపబడుచున్నాడో ఆ మనుష్యునికి శ్రమ: ఆ మనుష్యుడు పుట్టియుండని యెడల వానికి మేలని చెప్పెను. ఆయనను అప్పగించిన యూదా - బోధకుడా, నేనా... అని అడుగగా ఆయన- నీవన్నట్టే అనెను.

ఆ) యోహాను 13:21-26:- యేసు ఈ మాటలు పలికిన తరువాత ఆత్మలో కలవరపడి- మీలో ఒకడు నన్ను అప్పగించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని రూఢిగా చెప్పెను...........అందుకు యేసు- నేను ఒక ముక్క ముంచి యెవనికిచ్చెదనో వాడే అని చెప్పి, ఒక ముక్క ముంచి సీమోను కుమారుడగు ఇస్కరియోతు యూదాకిచ్చెను.

ఇ) మార్కు 14:42 :- ఇదిగో నన్ను అప్పగించు వాడు సమీపించియున్నాడని చెప్పెను.

ఇన్ని రుజువులు ప్రత్యక్షంగా వుంటే ముక్క పుచ్చుకొని బయటకు వెళ్లిన యూదా గురించి కొందరు శిష్యులు అనుకున్నవే ఆశ్చర్యం.

యోహాను 13:27-29:- వాడు ఆ ముక్క పుచ్చుకొనగానే సాతాను వానిలో ప్రవేశించెను. యేసు- నీవు చేయుచున్నది త్వరగా చేయుమని వానితో చెప్పగా. ఆయన ఎందు నిమిత్తము అతనిలో ఆలాగు చెప్పెనో అది భోజనమునకు కూర్చుండిన వారిలో ఎవనికిని తెలియలేదు. డబ్బుసంచి యూదా యొద్ద ఉండెను గనుక పండుగకు తమకు కావలసిన వాటిని కొనమని యైనను, బీదలకేమైన ఇమ్మని యైనను యేసు వానితో చెప్పినట్టు కొందరనుకొనిరి.

**ముగింపు:-**

స్తుతించాల్సిన యూదా, ప్రేమించాల్సిన యూదా యేసయ్య ఇష్టపడి పిలిచి అపొస్తలులుగా నియమి స్తే కోశాధికారిగా అదనపు బాధ్యత ఇస్తే అందులో వేసినది. దొంగలిస్తూ ధన వ్యామోహం చేత ప్రేమకు సాదృశ్యమైన ముద్దు పెట్టి ప్రభువును పట్టించిన నికృష్టుడు.

భూమిపైన ప్రతి మనుష్యుని క్షమించిన దేవుడు ఇస్కరియోతు యూదాను మాత్రము క్షమించలేదు. నిరపరాధ రక్తాన్ని అప్పగించి, క్షమించబడరాని పాపము చేసినానని సాక్ష్యాత్తు ఇస్కరియోతు యూదానే

ఒప్పుకోవటం గమన్హారం.కాని తన పైన తనకు ఎలాంటి హక్కు లేదని తెలిసి తనకు తాను శిక్ష విధించుకొని అమలుపరచాడు. శిక్షించాల్సింది దేవుడు. క్షమించవలసింది ఆయనే. తప్పు చేసిన పేతురు క్షమాపణకై ఎదురుచూసి క్షమాపణ పొందాడు. కాని యూదా క్షమాపణ కొరకు యేసయ్య వైపు చూడలేదు. కాబట్టి క్షమాపణ అడుగని వాడిగా, పొందనివాడిగా, శాపగ్రస్తుడుగా మిగిలిపోయాడు.

మనం ఇస్కరియోతు యూదా వంటి వారముగా ఉండకుండా జాగ్రత్త పడాలి.